క్లుప్తంగా

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అభినందనీయం



దేవరుప్పుల: పురాతన ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈనెల 4న వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పునఃప్రతిష్ఠాపించడానికి జైపూర్‌లో చేయించిన వెండి విగ్రహాలను పెద్దమడూరుకు చెందిన బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు బబ్బూరి రమ, శ్రీకాంత్ దంపతులు బహూకరిస్తున్నారు. ఈ విషయాన్ని వారు సోమవారం పర్వతగిరిలో మంత్రిని కలిసి వివరించగా అభినందించారు. భక్తి భావంతో శాంతి సమాజం నెలకొంటుందని, పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు దాతల సహకారం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని దయాకర్ రావు అన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి



రఘునాథపల్లి: పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు సెప్టెంబర్ మొదటి వారంలో నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు వినియోగించుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని కోర్టులో సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే లోక్‌అదాలత్‌లో రాజీపడే క్రిమినల్, సివిల్, భూతగాదాలు, ఇతర కేసులు ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుకొనుటకు సిద్ధంగా ఉండాలన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని పంతాలకు పోకుండా కేసులు పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. వివరాల కోసం సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ



పాలకుర్తి టౌన్/జనగామ రూరల్: సిద్దిపేటలో ఈనెల 27న నిర్వహించిన తెలంగాణ రెండో రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాలకుర్తి, జనగామకు చెందిన న్యూ స్టార్ కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించారు. ఈ మేరకు న్యూస్టార్ కుంగ్‌ఫూ రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ గుగ్గిళ్ల దేవేందర్‌తోపాటు గ్రాండ్ మాస్టర్లు ఎండీ సలీం పాషా సోమవారం అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ కర్ణాకర్, శోభారాణి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



కొడకండ్ల: మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు ఖమ్మంలో జరిగిన బీజేపీ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా సమక్షంలో పార్టీలో చేరారు. మండలంలోని రామారం కాంగ్రెస్ నేత పి.పిచ్చిరెడ్డి, నీలిబండా తండాకు చెందిన ఆద్య గ్రూప్ ఎండీ స్వరూప, అమిత్ దంపతులు బీజేపీలో చేరారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీజేపీ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తేవాలి

దేవరుప్పుల: ప్రభుత్వ నిధులతోపాటు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలలకు పూర్వవైభవం తేవాలని రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఈదునూరి నర్సింహారెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్తకాలనీ ప్రాథమిక పాఠశాలలోని 32 మంది విద్యార్థులకు బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సోమసుందర్ బూట్లు పంపిణీ చేశారు. దాత సోమసుందర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఉప సర్పంచ్ తోటకూరి దశరథ, బీఆర్ఎస్ మండల నాయకులు తోటకూరి కిష్టయ్య, వార్డు సభ్యులు రామచందర్, హెచ్ఎం విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

జనగామ రూరల్: కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన లిఖిత పూర్వకమైన హామీలు అమలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. మీట్యానాయక్, బీరయ్య, గణేష్ ఉన్నారు.

లక్ష్యానికి వైకల్యం అడ్డంకి కాదు



జనగామ: దివ్యాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్‌లో .. ఎమ్మెల్యే రాజయ్య

జనగామ: మనసుపెట్టి లక్ష్యాన్ని గురిపెడితే అంగవైకల్యం సైతం అడ్డురాదని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో సమగ్ర శిక్ష, ఏఎల్ఐఎంసీఓ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ముఖ్యఅతిథి పాల్గొని 268 మంది దివ్యాంగులకు (పిల్లలు) 403 వీల్ చైర్స్, ట్రైసైకిల్స్, వినికిడి యంత్రాలు, రోలేటర్స్, చంక కర్రలు, కాలిపర్స్ ఉపకరణాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకల్యం శరీరానికే తప్ప.. మనం ఎంచుకున్న మార్గానికి కాదన్నారు. కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి, ప్రపంచ ప్రఖ్యాత సైంటిస్ట్ ఐన్‌స్టీన్ సైతం ప్రపంచంలో తమకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. భోజనానికే ఇబ్బంది పడ్డ తెలంగాణ నేడు దేశానికే కడుపు నింపే స్థాయికి ఎదిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. డీఈఓ రాము మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలకు ఐఈఆర్‌పీ ద్వారా సేవలను నిరంతరం అందిస్తున్నామని తెలిపారు. ఐఈ కో-ఆర్డినేటర్ బి.నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగ విద్యార్థుల చేసిన నృత్య ప్రదర్శన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు సందీప్, చంద్రబాను, గౌసియా బేగం, ప్రకాశం, రాజేందర్ ఐఈఆర్‌పీ ప్రతినిధులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వాలు దివ్యాంగుల సమస్యల్ని పట్టించుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్, రఘునాథపల్లి, లింగాలఘనపురం మండలాలకు చెందిన 196 మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఎంఈఓ భగవాన్‌దాస్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ సురేష్‌కుమార్, పాఠశాల హెచ్ఎం, మండల నోడల్ అధికారి అజామోహినోద్దీన్, ఎస్ఎంసీ చైర్మన్ బోసు శివ, ఐఈఆర్‌పీలు డి.ప్రవీణ్‌కుమార్, డి.తులసి, భాగ్యలక్ష్మి, రోహిణి, మల్లిఖార్జున్, ప్రభాకర్, సురేఖ పాల్గొన్నారు.

విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

జనగామరూరల్/రఘునాథపల్లి/బచ్చన్నపేట/పాలకుర్తి టౌన్: విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేఖంగా వీరోచిత పోరాటం చేసి పోలీస్ కాల్పుల్లో అమరులైన విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జోగు ప్రకాష్ అధ్యక్షతన అమరువీరు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నాయకులు రాపర్తి రాజు, విజేందర్, వెంకటేష్, సావిత్రి, చంద్రకళ, రవి, నరేష్ పాల్గొన్నారు. అలాగే రఘునాథపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పోరెడ్డి రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడారి ఐలయ్య, ఆంజనేయులు, యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. బచ్చన్నపేటలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మిన్నాలపురం ఎల్లయ్య, కాగిత శ్రీనివాస్‌రెడ్డి, రావుల రవీందర్‌రెడ్డి, పర్వతం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువుల సంరక్షణలో జాగ్రత్తలు తప్పనిసరి



టీకా శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

రఘునాథపల్లి: పశువుల సంరక్షణలో రైతులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ దీపక్‌కుమార్ అన్నారు. మండలంలోని మండలగూడెంలో సోమవారం గాలికుంటు, ముద్ద చర్మం వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని సర్పంచ్ ఉత్తెపు ఉమారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు, మందులు వేస్తున్నామన్నారు. ఉప సర్పంచ్ పుప్పాల వేణుకుమార్, విజయడైరీ అధ్యక్షుడు గాదె సుదర్శన్, గోపాలమిత్ర కుమార్, వైద్య సిబ్బంది కవిత, ఉప్పలయ్య, పశుమిత్ర ఝాన్సి, రైతులు బాలరాజు, గట్టయ్య, యాదగిరి, నాగరాజు, భూపాల్, ప్రమోద్ పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండాలి



యూనియన్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: చదివిన చదువులకు ఉద్యోగాలు దొరక్క కుటుంబ పోషణ కోసం వెల్డింగ్ షాపులు ఏర్పాటుచేసుకున్న యూనియన్ సభ్యులు ఐక్యంగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ వెల్డింగ్ యూనియన్ అధ్యక్షుడు యెర్ర నాగేశ్వర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం నూతన కమిటీని ఏర్పాటు చేసుకోగా స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన కనుకమహాలక్ష్మి ఐరన్ హార్డ్ వేర్ షాపు యజమాని వెంకటేశ్వర్లు రూ.10వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎందరికో బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తుందని, నేటికి ప్రత్యేకంగా వెల్డింగ్ వర్కర్లకు అందడం లేదన్నారు. రజకులకు, నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన విధంగా తమ షాపులకు సబ్సిడీ విద్యుత్ అందజేయాలని కోరారు. గౌరవ అధ్యక్షుడుగా తాటికొండ వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా ఐలపాక శ్రీను, కార్యదర్శిగా ప్రసాద్, సహాయకార్యదర్శిగా రమేష్‌గౌడ్, కోశాధికారిగా ఎక్బాల్, సలహాదారులుగా రాకేష్, మహేందర్, మల్లేష్, రవీందర్, రమేష్, దయాకర్, యమునాచారి, అశ్విత్ ఎన్నికయ్యారు.

రక్తదానం



బచ్చన్నపేట: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా మండలంలోని లింగంపల్లికి చెందిన వైఎస్ అభిమాని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు బొడ్డు ప్రవీణ్ రక్తదానం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసిన అనంతరం మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎంగా అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. వారి కుటుంబం మొత్తం ప్రజాసేవకే అంకితమయ్యారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్కడి ప్రజల ఆదరణతో రెండో సారి సీఎం కావడం ఖాయమన్నారు. నాయకులు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం..



మాట్లాడుతున్న ఇర్రి రమణారెడ్డి

బచ్చన్నపేట: అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటామని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశారని అన్నారు. ఆయన సేవలను ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ కోరుకుంటున్నారని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు ఆందోళన పడొద్దని త్వరలోనే జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని సీఎం కేసీఆర్ ప్రకటిస్తారని తెలిపారు. వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న బాలశౌరి

తరిగొప్పుల: రైతులు ప్రభుత్వ పథకాలపైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని లోడీ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని బొంతగట్టునాగారంలో ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి రైతులకు అనేక రకాల సబ్సిడీలు ఉన్నాయని వ్యవసాయశాఖ నుంచి ట్రాక్టర్లు, కల్టివేటర్లు, రోటివేటర్లు, చిరు ధాన్యాలు, ఉద్యానవనశాఖ నుంచి పండ్ల తోటల పెంపకం, పామ్ ఆయిల్ సబ్సిడీపై ఇస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్, కంటి వెలుగు, ఆసరా పింఛన్లు, ఉపాధిహామీ, రైతుబంధు, బీమా పథకాలపై అవగాహన కల్పించారు. మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ.సిబ్బంది కనకం రవీంద్, భూక్య బిచ్చ, ముడావత్ తిరుమల, పిల్లి రమేష్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



పాలకుర్తి టౌన్: నిరుద్యోగ యువతి యువకులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోటీ పరీక్షల్లో పాల్గొనే నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు చక్రాల రఘు, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకుడు అనుమల మల్లారెడ్డి పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



లింగాలఘణపురం: వీహెచ్‌పీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న అంజయ్య

లింగాలఘణపురం: మండల కేంద్రంలో సోమవారం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆవిర్భావ దినోత్సవం నల్ల పరశురాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం అంజయ్య హాజరై జెండా ఆవిష్కరించారు. 2007లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వీహెచ్‌పీఎస్ ఆవిర్భవించి ఎన్నో పోరాటాలు చేసి దివ్యాంగులు ఆత్మగౌరవంగా బతికే విధంగా కృషి చేసినట్లు తెలిపారు. కుంటి వెంకటయ్య, కొయ్యాడ రాజు, సోమరాజు, లక్ష్మయ్య, ఎల్లమ్మ, యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగానే పింఛన్ల పెంపు

బచ్చన్నపేట: దివ్యాంగుల గోసను చూడలేక ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టిన పోరాటాల ఫలితమే ఈ పెంచిన పింఛన్లు అని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలుకుదాం..



ఇంటింటా ప్రచారం చేస్తున్న కృష్ణ

రఘునాథపల్లి: మోసపూరిత హామీలతో ప్రజలను మభ్య పెడుతోన్న బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు ముగింపు పలుకుదామని టీపీసీసీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్‌లో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన రైతు, యూత్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లను వివరించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనతో ప్రజలు విసిగి పోయి ఉన్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ పెరుగుతోందని అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, ఇందుకు గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అధైర్యపడకండి.. అండగా నిలుస్తాం

దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం పాటుపడే పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఇక అధైర్యపడకండని నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కామారెడ్డిగూడెంలో ప్రమాదానికి గురైన చింత వెంకటమ్మ, తదితరులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

రాజయ్యకు టికెట్ ఇవ్వాలని ర్యాలీ

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలో మెజార్టీ జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు బీఆర్ఎస్ పార్టీ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, రాజయ్య వర్గీయులైన బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘన్‌పూర్‌లో ర్యాలీ చేపట్టారు. స్థానిక శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ తీశారు. స్థానికేతరులు, మాదిగేతరులు వద్దని, స్థానికులు, మాదిగలకే ముద్దని, రాజయ్యకు టికెట్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సింగపురం దయాకర్ మాట్లాడుతూ 70వేల పైచిలుకు ఉన్న మాదిగలకు న్యాయం చేయాలని, స్థానికులైన మాదిగలకే అవకాశం కల్పించాలని కోరారు. అనంతపురం కమలేష్, మారెపల్లి ప్రసాద్, గుండె మల్లేష్, చింత శ్రీను, తాటికొండ రమేష్, మాతంగి దేవయ్య, రాజారపు జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అన్నదానం

జనగామ రూరల్: రేబర్తి రాజేష్ జ్ఞాపకార్థం పట్టణంలోని రాజరాజేశ్వర వృద్ధాశ్రమంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేసి ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణి, వంగ బీమ్ రాజ్, నర్సింహులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

సర్వమతాలకు సముచిత స్థానం

దేవరుప్పుల : తెలంగాణ ప్రభుత్వం సర్వమతాలకు సముచితస్థానం కల్పిస్తూ శాంతి సమాజం నెలకొనేలా పాటుపడుతుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. సోమవారం పెద్దమడూరులో విశ్వకర్మకుల కుల దైవం వీరన్న గుడి, విగ్రహాల ప్రతిష్ఠాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

గ్యాస్‌స్టౌ బహూకరణ

రఘునాథపల్లి: మండలంలోని మాదారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండేందుకు స్థానికుడు మడికొండ శ్రీధర్‌రెడ్డి గ్యాస్‌స్టౌవ్ బహూకరించాడు. సోమవారం స్థానిక సర్పంచ్ గుడి రాంరెడ్డి పాఠశాలలో గ్యాస్ స్టౌను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్యాస్ స్టౌవ్ బహూకరించిన శ్రీధర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు..

టీడీపీ ఆధ్వర్యంలో నిరసన

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం కేసీఆర్ గత ఎన్నికల ముందు చేసిన హామీలను నెరవేర్చి ప్రస్తుత ఎన్నికల్లోకి రావాలని టీడీపీ నియోజవకర్గ ఇన్‌చార్జ్ పుట్ట రజనీకాంత్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేసిన హామీలను అమలు చేయడంలో వైఫల్యాన్ని నిరసిస్తూ స్థానిక ఆర్‌డీఓ కార్యాలయం వద్ద సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. గట్టు ప్రసాద్‌బాబు, ముంజ వెంకట్రాజ్యం, వృకోధర్ రెడ్డి, మాదిరెడ్డి ధర్మారెడ్డి, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

జనగామ రూరల్: మండలంలోని చీటకోడూర్‌లో సర్పంచ్ కొత్త దీపక్ రెడ్డి చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ పొక్లెయిన్‌తో గ్రామంలో ఉన్న ఎనిమిది తాటి చెట్లు తొలగించారని, కారకులపై తక్షణమే చర్య తీసుకోవాలని గౌడ కులస్తులు కోరారు. ఈ మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. బాల్నె ఉమాపతి,రావుల శ్రీనివాస్, ప్రవీన్, బాల్నె శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

స్టేషన్‌ఘన్‌పూర్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాల విద్యాశాఖ సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులు మండల నోడల్ అధికారులకు స్థానిక ఎమ్మార్సీ భవనం వద్ద సమ్మె నోటీసు అందజేశారు. కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ఎంఐఎస్‌లు, మెసెంజర్లు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు సోమవారం సెలవు పెట్టి నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే శాంతిర్యాలీకి సంబంధించి సమ్మె నోటీసును మండల నోడల్ అధికారి అజామోహినొద్దీన్‌కు అందించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



బచ్చన్నపేట: మండలంలోని చిన్నరామన్‌చర్లలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ నిర్మాణానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప విరాళం అందజేశారు. సోమవారం ఆయన గ్రామానికి వెళ్లి నిర్మాణ దశలో ఉన్న ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్తులు నిర్మిస్తున్న నూతన ఆలయానికి రూ.22,222 అందించినట్లు తెలిపారు.

విలువలు లేని రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి టౌన్: బీఆర్ఎస్ నాయకులు విలువలు లేని రాజకీయాలు చేస్తున్నారని మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతం వెంకన్న విమర్శించారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లంపల్లిలో ఆదివారం మంత్రి దయాకర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ బీఆర్ఎస్‌లో చేరలేదని తెలిపారు. నాయకులు పురమ సంజీవరెడ్డి, అక్కిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వంగాల సుధాకర్, తాళ్లపల్లి మధు, సంపత్ మల్లయ్య, దేవరాయ వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలకు స్థలం కేటాయించాలి



జనగామ రూరల్: పసరమడ్ల శివారు పరిధిలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పక్కనే ఉన్న ఐదు ఎకరాల స్థలం కేటాయించి భవనం నిర్మించాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు దుతేజావత్ గణేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని ఏఓ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. భూక్య చందు, మల్లేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు పంపిణీ చేయాలి

తరిగొప్పుల: డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయిస్తామని గ్రామానికి చెందిన కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనర్హుల వద్ద డబ్బులు వసూళ్లు చేస్తున్నారని విచారణ చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కోరారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్‌కు అక్కరాజుపల్లి గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దామెర జయరాజ్, పలుచాని పరమేష్, ముడావత్ సంపత్‌నాయక్, గోరంతల వీరన్న, బృంగి శివకుమార్, ఏడెల్లి శ్రావణ్‌రెడ్డి, తరాల సమ్మయ్య, గాలి రాజు, నర్సింహులు, గొలుసుల సంపత్, పొడి, కలకుంట్ల రాకేష్, యాదగిరి పాల్గొన్నారు.

పాడి ఆవు మృతి

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో రైతు కళావతికి చెందిన రూ. 1.65 లక్షల విలువైన పాడి ఆవు సోమవారం మృతిచెందింది. కళావతి ఇటీవల ఎస్‌బీఐ బ్యాంకులో ముద్ర లోన్ తీసుకొని పాడి ఆవును కొనుగోలు చేసింది. కాగా, సోమవారం పాడి ఆవు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆవు నోటివెంట నురుగు వచ్చినట్లు కనిపిస్తుండటంతో విషపురుగు కాటుకు గురైనట్లు భావిస్తున్నారు. ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితురాలికి పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని విజయడెయిరీ కార్యదర్శి సాదం రమేష్ కోరారు.

'అధిష్టానం అవకాశం ఇస్తే గెలుస్తా'



మాట్లాడుతున్న ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

దేవరుప్పుల: కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇస్తే పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బరిలో నిలిచి గెలుస్తానని కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దమడూరులో వీరన్న గుడిలో ప్రత్యేక పూజల అనంతరం ఇటీవల అకాల మరణం పొందిన బబ్బూరి సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని భార్గవి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే పెద్దమడూరులో నూతనంగా నిర్మించిన వీరన్న గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఉప్పల సురేష్‌బాబు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గండిపెల్లి యాకయ్య, పాలకుర్తి మాజీఎంపీపీ గడ్డం యాకస్వామి,దేవస్థానం మాజీ చైర్మన్ గంగు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.